# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఫిబ్రవరి 25 నుండి మార్చి18 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 66 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 20 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 4





# పీఎం శ్రీ పాఠశాలలను... ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్, ఎఫ్ఆర్ఎస్ అమలు పట్ల అధికారులకు ప్రత్యేక అభినందనలు
- పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించిన కేంద్ర జాయింట్ సెక్రటరీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** మన పిల్లలను ఎటువంటి పాఠశాలలకు పంపాలనుకుంటామో ఆ స్థాయిలో పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ, పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి మాట్లాడుతూ తల్లిదండ్రులు సంతోషంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలనే ఉద్దేశ్యంతో పీఎం శ్రీ పాఠశాలల కాన్సెప్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు.పిల్లల తల్లిదండ్రులకు గర్వకారణంగా ఉండే విధంగా పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు.పిల్లలలో పఠన సామర్థ్యాలు పెంచేందుకు ఖమ్మం జిల్లాలో చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ఎఫ్.ఆర్.ఎస్. అమలులో కూడా మంచి పని తీరు చూపించారని అధికారులను

మిగతా 2 లో...



# సైబీరియా అతిథుల సంరక్షణ మనందరి బాధ్యత

## జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** సైబీరియా నుండి వేల మైళ్ల దూరం ప్రయాణించి చింతపల్లి గ్రామానికి వలస వచ్చిన అరుదైన పెయింటెడ్ స్టార్క్ (ఎర్ర కాళ్ల కొంగల) సంరక్షణపై అటవీ శాఖ ప్రత్యేక దృష్టిసారించింది. ఈ మేరకు జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్,ఐఎఫ్ఎస్,ఎఫ్ డీఓ శ్రీ కృష్ణ ప్రసాద్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావులతో కలిసి గురువారం చింతపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.క్షేత్రస్థాయి పరిశీలన అధికారులు బైనాక్యులర్ల సహాయంతో పక్షుల ఆవాసాలను,గూళ్లు కట్టుకున్న తీరును మరియు ఆహార లభ్యతను నిశితంగా పరిశీలించారు. పక్షులు సురక్షితమైన వాతావరణంలో ఉన్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామస్తులతో కలిసి

మిగతా 2 లో...

## వైరా పుర ప్రజా ప్రతినిధులు

# నేడు బాధ్యతలు స్వీకరణ..

- చైర్ పర్సన్ - ఉప చైర్మన్ ప్రతినిధుల పాలన అమల్లోకి..





**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని గెలుపొందిన కౌన్సిలర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. పురపాలక చైర్ పర్సన్ గా డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తమ విధులను నేటి నుంచి ప్రజలకు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ హాజరవుతారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల కౌన్సిలర్ లతో పాటు చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ, ఉప చైర్మన్ కట్ల సంతోష్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. నేటి నుండి మున్సిపాలిటీలో ప్రజా పాలన కొనసాగనుంది. గత ఎనిమిది నెలలుగా అధికారుల పాలనలో ఉన్న మున్సిపాలిటీ, నేటి నుండి ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా పాలన జరగనుంది.ఈ కార్యక్రమంలో తాజా, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచులు నాయకులు, కార్యకర్తలు, పుర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

# 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కు ప్రతిపాదనలు

- జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్. రాజశేఖర్



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి:** స్థానిక 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు కోరినట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె. రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. మండలం కేంద్రంలోని సీహెచ్సీని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు...నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ ను అప్గ్రేడ్ చేసేందుకు ` రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రభుత్వం వివరాలు కోరినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అప్ గ్రేడ్ కు సంబంధించినవివరాలను పంపించినట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా రోగుల

మిగతా 2 లో...

## 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కు ప్రతిపాదనలు



(మొదటి పేజీ తరువాయి…)

సంఖ్య కలిగిన నేలకొండపల్లి సీహెచ్సీ ని 50 పడకల ఆసుపత్రిగా చేయాల్సిన అవసరం ఉందని తాము కూడ రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు. దీని వలన వైద్యులు, సిబ్బంది, బడ్జెట్ అన్ని పెరుగుతాయని అన్నారు. దీంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. శ్రస్త చికిత్సలు, ప్రసవాల సంఖ్య ను పెంచాలని సూచించారు. ఇందుకు అవసరమైన మెటిరియల్ ను కొనుగోలు చేసేందుకు రూ.15 లక్షలతో అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు ప్రజలు ప్రభుత్వ హస్పిటల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మంగళ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి…)

ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు,ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మునివేయాలని సూచించారు.పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించనునట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్,6వార్డ్ కౌన్సిలర్ కు సన్మానం



**కల్లూరు ఫిబ్రవరి 19: ప్రజాజ్యోతి** కల్లూరు మున్సిపల్ కేంద్రంలో గోపాల దేవ బోయినపల్లికి చెందిన అయిలూరి సత్యనారాయణ రెడ్డి సహా గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, బానోత్ మారోని పంతులు నాయక్ లను పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ అస్తగతం కావడంలో కృషి చేసిన పసుమర్తి చందర్ రావు ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో గోపాల దేవబోయిన పల్లి కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, వాచా నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి…)

జాయింట్ సెక్రటరీ అభినందించారు. మన పిల్లలను కూడా పీఎం శ్రీ పాఠశాలలకు పంపే విధంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు.జిల్లాలో ఎంపిక చేసిన పీఎం శ్రీ పాఠశాలలో 2 పాఠశాలల్లో విద్యార్ధుల సంఖ్య తగ్గిందని, దీని పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ సెక్రటరీ సూచించారు.ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాల కాన్సెప్ట్ తీసుకొని వచ్చిందని, ఈ అంశాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు.జిల్లాలో ఎంపిక చేసిన 28 పీఎం శ్రీ పాఠశాలలను ప్రైవేట్ కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని,పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం అనే సమస్య దేశ వ్యాప్తంగా ఉందని, దీనికి ఒక పరిష్కారం కనిపెట్టాలని, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ పట్ల జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం శ్రీ క్రింద ఖమ్మం జిల్లా పరిధిలో 28 పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో మెరుగైన ఫలితాలు సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు.పీఎం శ్రీ పాఠశాలలో గర్ల్ చైల్డ్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, తల్లిదండ్రుల ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు ఇంప్రూవ్ చేసుకుంటున్నామని అన్నారు .పీఎం శ్రీ నిధులతో పిల్లలను ఇండస్ట్రియల్ టూర్ తీసుకొని వెళ్లడం ద్వారా క్షేత్ర స్థాయి పరిస్థితులను గమనించి పిల్లలు వేగంగా పరిజ్ఞానం పెంచుకుంటున్నారని కలెక్టర్ అన్నారు. పీఎం శ్రీ క్రింద జిల్లాకు కేటాయించిన కోటి 15 లక్షల నిధులలో ఇప్పటి వరకు కోటి 7 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్ తమకు కేటాయించిన బడ్జెట్ ను పూర్తి స్థాయిలో వినియోగించి ఎప్పటికప్పుడు యూ.సి.సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.బడి బాట కార్యక్రమం ఆధారంగా దాదాపు 3 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని, పీఎం శ్రీ పాఠశాలలో స్కౌట్, గైడ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని, ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించి స్పోర్ట్స్ మీట్ నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం అమలు ద్వారా పిల్లలకు వివిధ సంస్కృతి అవగాహన కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో ఆడపిల్లలకు ప్రత్యేకంగా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి గుడ్ టచ్,బ్యాడ్ టచ్, లీడర్షిప్,ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి పీఎం శ్రీ పాఠశాలలో టీచర్స్ పోస్ట్ ఖాళీ ఉండకుండా భర్తీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టామని, పిల్లలు,ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు సైతం ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా నమోదు చేస్తున్నా మని అన్నారు.పీఎం శ్రీ పాఠశాలలో గత ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 95 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో జరిగే 10వ తరగతి పరీక్షలో 100 శాతం ఫలితాలు రాబట్టేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రాథమిక విద్యార్థులకు తప్పనిసరిగా రీడింగ్ స్కిల్స్ అందాలనే లక్ష్యంతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రత్యేకంగా చేపట్టామని అన్నారు.ప్రతిరోజు ఒక గంట సమయం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ద్వారా ఫోనెటిక్ తో పిల్లలకు కాంప్రెహెన్షన్ స్కిల్స్ పెంచేందుకు చర్యలు చేపట్టామని,దీని కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా క్రమ క్రమంగా పిల్లల పఠన సామర్థ్యాలు మెరుగవుతున్నాయని అన్నారు. పాఠశాలలో నెలకు ఒక శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తూ ఆ రోజు వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.పిల్లలు టూరిస్ట్ స్థలాలు,పరిశ్రమల టూర్ రెగ్యులర్ గా విజిట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని,పిల్లలకు యోగా, వ్యాయామంపై అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ★ ప్రాథమిక దశ నుంచే పిల్లలు ప్రభుత్వ పాఠశాలల వైపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా పీఎం శ్రీ పాఠశాలలో కూడా ఏఐ లెర్నింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ కూడా ఉపాధ్యాయుల కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ రంగంలో పూర్వ ప్రాథమిక విద్య లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కొంత తక్కువగా నమోదు అయ్యేదని, ప్రస్తుత సంవత్సరం నుంచి జిల్లాలో 28 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశామని అన్నారు.ఈ సమావేశంలో విద్యా శాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి,డిఈఓ చైతన్య జైనీ,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ,సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు,పిఎంశ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్, హెడ్ మాస్టర్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సైబీరియా అతిథుల సంరక్షణ మనందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి…)

పక్షుల వలస చరిత్ర, ప్రకృతి సమతుల్యతలో వాటి పాత్రపై చర్చించారు.గ్రామస్తులకు ముఖ్య సూచనలు ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, పక్షుల రక్షణకు సంబంధించి గ్రామస్తులు ఈ నియమాలను పాటించాలని కోరారు.చెట్ల నరికివేత నిషేధం పక్షులు నివసించే చెట్లను నరకడం లేదా కొమ్మలు విరగ్గొట్టడం చట్టరీత్యా నేరం.శబ్ద కాలుష్యం వద్దు పక్షులను భయపెట్టేలా రాళ్లు వేయడం,పెద్దగా అరవడం లేదా బాణసంచా కాల్చడం చేయకూడదు.దూరం పాటించండి గూళ్ల వద్ద సెల్ఫీలు దిగడం,పక్షులకు అతి సమీపంలోకి వెళ్లడం వంటివి చేయకూడదు.సమాచారం అందించండి గాయపడిన పక్షులు లేదా నేల రాలిన గుడ్లు కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయండి.చెరువు అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళిక చింతపల్లి చెరువు అభివృద్ధికి అటవీ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని డీఎఫ్ఓ తెలిపారు.ముఖ్యంగా చెరువు సమీపంలో ఉన్న సీప ల్యాండ్ ను రాబోయే రోజుల్లో ఈ కొంగలకు మరింత అనువైన సహజ ఆవాస ప్రాంతంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.గ్రామస్తులు పాటించవలసిన జాగ్రత్తలు కోతుల సమస్యను తగ్గించడంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమైనది. ఆహారం వేయకండి రోడ్లపై లేదా ఇంటి ముందు కోతులకు ఆహారం వేయడం వల్ల అవి మనుషులపై ఆధారపడటం అలవాటు చేసుకుంటాయి. ఇది వాటిని మరింత దూకుడుగా మారుస్తుంది. చెత్త నిర్వహణ తిని పారేసిన ఆహార పదార్థాలను రోడ్లపై వేయకుండా, మూత ఉన్న డబ్బాల్లో ఉంచాలి. కోతుల కారిడార్లు. కోతులు రాకుండా గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవడం. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, పక్షుల ఆవాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా గ్రామస్తులు సహకరించాలని కోరారు. అలాగే, స్థానిక సర్పంచ్ మరియు ఉప స ర్పంచ్ కోరిన విధంగా గ్రామంలోని కోతుల సమస్య పరిష్కారానికి అటవీ శాఖ తరపున ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తక్షణ చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ హామీ ఇచ్చారు.మన గ్రామాన్ని నమ్ముకుని వేల మైళ్ల దూరం నుండి వచ్చిన ఈ పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) అతిథులను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఖమ్మం డి ఎఫ్ ఓ. సూచించారు.



## కల్లూరులో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

♦ **ముఖ్య అతిథులుగా పాల్గొన్న చైర్మన్- వైస్ చైర్మన్**



**కల్లూరు ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి:** కల్లూరు పట్టణంలో మరాఠా సామ్రాజ్య మహారాజ్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ కల్లూరు శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నుండి చత్రపతి శివాజీ జయంతి శోభాయాత్రను ప్రారంభించి పట్టణంలోని పుల్లయ్య బంజర రోడ్డు, కప్పల బంధం రోడ్డు, అంబేద్కర్ నగర్, విద్యానగర్, ఎన్ఎస్పి, జాతీయ రహదారి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీతో శివాజీ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మరియు కప్పల బంధం గ్రామ శివాజీ సేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ జయంతి శోభాయాత్రలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, విశ్వ హిందూ పరిషత్ కల్లూరు అధ్యక్షులు మిట్టపల్లి జగదీష్, టి. పుల్లారావు, రఘు, భూక్య రాజకుమార్, జర్పుల నాగులు, రామానుజు చార్యులు, యాస శ్రీకాంత్, కప్పల బంధం శివాజీ యువసేన తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ని సన్మానించిన : వైరా కిరాణా సంఘం

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి** వైరా పట్టణ కిరాణా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ని బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ గా నియమితులు కాబడిన కట్ల సంతోష్ ను కిరాణా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు సత్కరించారు. వర్దక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కిరాణా కుటుంబ సభ్యుడైన కట్ల సంతోష్ కు



కాంగ్రెస్ పార్టీ మంచి అవకాశాన్ని కల్పించిందని వచ్చిన అవకాశాన్ని తన రాజకీయ ఎదుగుదలకు పదవి ఉపయోగపడుతుందని అన్నారు. వైరా పట్టణ ప్రజల అవసరాలను తీరుస్తూ, పట్టణాన్ని వేగంగా అభివృద్ధి చేస్తూ మంచి పరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కిరాణా సంఘం సభ్యులు వనమా మల్లికార్జునరావు, దారా జగన్మోహన్రావు, దారా కృష్ణారావు, గజ్జల కృష్ణ, తెల్లాకుల శ్రీనివాసరావు, వనమా వెంకటేష్, వాజీనేపల్లి కోటేశ్వరరావు, పద్మనాభ సత్యనారాయణ, రాయపూడి నారాయణ, కేశ రామారావు, ఎల్ కే డి బాబు, తడికమల్ల శ్రీను, రాయపూడి సత్యం, తల్లాకుల సందీప్, సంక శ్రీను, వేముల కిషోర్, దారా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రఘురామ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో స్థానిక సిని మహల్ సెంటర్ లో గురువారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురెడ్డి పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కి ఎంపీ రఘురామ్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు.మండలంలో గడిచిన రెండు సంవత్సరాలలో మండలానికి ఎన్నో నిధులు తీసుకువచ్చారని అన్నారు. మండలంలో యన్. ఆర్. ఈ. జి, యస్ నిధులు పెద్దయెత్తున తీసుకువచ్చారు,అందులో భా గంగా కారేపల్లి గ్రామంలో సుమారు 2కోట్ల 50 లక్షల పై చిలుకు ఈ జి ఎస్ ని ధులతో సిసి రోడ్లు వేయించారని అన్నారు. మణుగూరు సూపర్ పాస్ట్ ఎక్స్ ప్రె స్ కారేపల్లి లో స్టాపింగ్ లేకపోతే రైల్వే అధికారుల తో మాట్లాడి స్టాపింగ్ చే యించారని తెలిపారు. రాబోయే రోజులలో ఎంపీ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు.ధోని నాయక్ . ప్రముఖ వ్యాపారవేత్త సు రేందర్ మానియార్, సట్టి వీరభద్రం,తోగర శ్రీను,అదెర్ల రామారావు,అదెర్ల అంజయ్య,మేకల కుమార్,సోమందుల వెంకన్న, కేసాగని బాలకృష్ణ, యల్లంకి సాయి,మేకల మల్లయ్య,బొండాల పెంటయ్య,పాలక వీరయ్య,మద్దేబోయిన మల్లేష్,పానుగంటి ఉపేందర్, బన్స్, రాసుమంటి రామకృష్ణ పాల్గొన్నారు.

## లాలయ్య కుటుంబానికి అండగా ఉంటాం

- కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి



**కారేపల్లి, పిబ్రవరి 19,ప్రజా జ్యోతి:** ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మరణించిన సింగరేణి మండల కేంద్రం కారేపల్లి గ్రామ నివాసి జూపల్లి లాలయ్య విద్యుత్ ప్రమాదంలో మరణించినాడు. గురువారం ఆయన దశదిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు హాజరై లాలయ్య చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా లాలయ్య కూతుర్లకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిమనో ధైర్యం కల్పిచారు. ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ లాలయ్యకుటుంబానికి రాష్ట మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనన్న అండగా ఉంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరావు, తోగర శ్రీను ఆదేర్ల రామారావు, అదెర్ల అంజయ్య,మరి. కుమార్, తులసి మొగ్గ శ్రీరాములు,సోమందుల వెంకన్న,సురపురెడ్డి శ్రీను రెడ్డి, యల్లంకి సాయి,పాలిక వీరయ్య,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన 1 వార్డ్ కౌన్సిలర్ మట్టా ప్రసాద్



**సత్తుపల్లి ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆమెను గురువారం కలిశారు. బొకే, శాలువాలతో ఆమెను సన్మానించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఉత్తమమైన పరిపాలన అందించాలని, వార్డు ప్రజలు నమ్మకంతో మీకు ఓటేసినందుకు,వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిపాలన అందించాలని అన్నారు. ఆయన వెంట మట్టా అనుచరులు ఉన్నారు.

## బోటి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాదావత్ మంగీలాల్

**కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని బోటి తండా సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా తులసియా ఏకగ్రీవంగా ఎన్నికఅయి 21.01.2026 నా అకాల మరణం చెందడం జరిగింది. పంచాయతీ పాలకవర్గంలో ఉప సర్పంచ్ గా ఉన్న బాదావత్ మంగీలాల్ ని సర్పంచ్ గా అధికారాలను అన్నింటినీ ఇస్తూ గౌరవ జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినారు. అదేవిధంగా ఉప సర్పంచ్



గా ఎన్నికైన బాదావత్ మంగీలాల్ సర్పంచ్ పదవి బాధ్యతలు స్వీకరించిన క్రమంలో పాలకవర్గం నిర్ణయించిన ఆరో వార్డు మెంబరు అయినా శ్రీమతి బానోతు మంగి కి పవర్స్ తో పాటు అన్ని నిధుల వాడుకోవడంలో జాయింట్ సిగ్నేచర్ గా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను మంగీలాల్ కి మంగి కి సింగరేణి మండల ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీఓ వారిరువుని అభినందించారు.

## భూక్య శ్రీనివాస్ కి నివాళులర్పించిన దేవ్లా నాయక్

**కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల దుబ్బ తండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్య శ్రీనివాస్ బుధవారంగుండెపోటుతో మరణించారు. ఈ విషయం



తెలుసుకున్న సింగరేణి మాజీ ఎంపీపీ భానోత్ దేవలనాయక్ శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరారు. వారి ఆత్మకి శాంతి చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డగోడ ఐలయ్య, గంగారం తండా సర్పంచ్ కిరణ్, దుబ్బ తండా సర్పంచ్ ఆంగోత్ మత్రు,వాంకుడోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

- సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని రామన్నపాలెం అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించే అంగన్వాడి కేంద్రంలో కావాల్సిన మౌలిక సదుపాయాలను మరియు అంగన్వాడి కేంద్రంలో గల సమస్యలను అంగన్వాడి టీచర్ జిల్లెల్ల పద్మావతిని ఆయా బొబ్బిళ్ళ పాటి శిరీష నీ అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారాన్ని నాణ్యత పాటించాలని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా చూడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ కొత్తపల్లి ప్రశాంత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో సండ్ర వెంకట వీరయ్య ఓటమి తప్పదు పిడమర్తి రవి



**వేంసూరు ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి :** వేంసూరు మండలం లో SC కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పర్యటించారు ఆయన మాట్లాడుతూ మాజీ యమ్ యల్ ఏ సండ్ర వెంకటవీరయ్య సర్పంచ్ ఎన్నికల్లో 10 సీట్లు సర్పంచులు గెలవగానే ఎగిరి ఎగిరి గంతేసి సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలో సీట్లు తగ్గడంతో సతికిలపడ్డాడు టిడిపిలో గెలిచి టీఆర్ఎస్ లోకి వచ్చి ఈ ప్రాంత ప్రజల్ని అవమానపరిచాడు ఈ ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీకి ఆదరణ లేదు వచ్చే ఎన్నికల్లోనైనా ఆయన కూటమి తప్పదు పార్టీలు మారిన వారిని ఈ ప్రాంత ప్రజలు క్షమించరు అందుకే రానున్న ఎన్నికల్లోనైనా సండ్రకు ఆయన తరుపున పోటీ చేసి అభ్యర్థులకు ఓటమి తప్పదని అన్నారు. ఒకలగడ్డ సోమచంద్రశేఖర్ దుర్గారావు మీసాల మహేష్ నక్క మహేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అజంతా షూ కంపెనీ స్టోర్ ను ప్రారంభించిన తుమ్మల యుగేందర్



**ఖమ్మం టౌన్,ప్రజా జ్యోతి :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో గల వైరా రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన అజంతా షూ కంపెనీ స్టోర్ ను జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన చెప్పులు షూ లను సరసమైన ధరలకు అందించాలని అలాగే కంపెనీ మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు కార్పొరేటర్లు అజంతా షూ కంపెనీ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య




నాయకులు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై మల్లవరం రైతు వేదికలో అవగాహనా సదస్సు




**మధిర ప్రజా జ్యోతి :**కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ వ్యవసాయ శాఖ వారిచే ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు మల్లవరం గ్రామం మల్లవరం క్లస్టర్ మధిర మండలం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఏడిఏ ఎస్ విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో భూమి చాలా నిస్సారంగా అయిపోయిందని, ఇప్పటికైనా రైతులు మేల్కొని ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుందని నీటి నిలువలు,మట్టి నాణ్యత మెరుగుపడుతుందని ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని పంటకు మంచి గిరాకీ ఉంటుందని చెప్పారు. వైరా కేవీకే శాస్త్రవేత్త అయిన ఫణి శ్రీ గారు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు ,వర్మీ కంపోస్ట్, గోమూత్రం , పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం, దశపర్ణిక అస్త్రం, నీమస్త్రం, అగ్ని అస్త్రం ఆధారిత శీఘ్రకరకాలు వాడాలని చెప్పినారు. ఒకేసారి మొత్తంగా ప్రకృతి వ్యవసాయం చేయడం కష్టమని చిన్న చిన్నగా మొదలు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కనకం సాయి దీక్షిత్ , గ్రామ సర్పంచ్ లక్ష్మి ఉపేందర్ , ఏ ఈ ఓ లు జిష్ణు, గురు మూర్తి మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎంపీడీవోకి డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి



**కారేపల్లి,ఫిబ్రవరి 19,ప్రజా జ్యోతి :** సింగరేణి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న పి.శ్రీనివాసరావుకు డిప్యూటీ సీఈఓ ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకటించారు. ఎంపీడీవో శ్రీనివాస్ రావు వృత్తి పట్ల నిబద్ధత, క్రమశిక్షణ గుర్తించి, సీనియారిటీని అనుసంధానం చేసుకొని ప్రభుత్వం డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి కల్పించారు. ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన పదోన్నతికి కృతజ్ఞతలు తెలుపుతూ నియమ, నిబంధనలతో, క్రమ శిక్షణతో నా ఉద్యోగ బాధ్యత నేను నిర్వహిస్తానని అన్నా రు. ఈ మండలానికి నేను వచ్చి తక్కువ కాలమైనా మండల ప్రజలు, అధికారు లు, నూతన గ్రామ పంచాయతీ పాలకమండలలు నాకు ఎంతో సహకరించా రు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు జ్ఞాపకార్థం బీరువా వితరణ

**కామేపల్లి ప్రజా జ్యోతి :** కామేపల్లి మండల సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు జ్ఞాపకార్ధంగా వారి కుటుంబీకులు వ్యవసాయ శాఖకు 10000 రూపాయల విలువ చేసేబీరువానువితరణగా అందజేశారు . ముక్తి సాంబశివరావు ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందారు వారి జ్ఞాపకార్థం వారి సతీ మణి జ్యోతి తండ్రి ముత్తయ్య చెల్లి విజయ వ్యవసాయ శాఖకు తమ వంతు సహకారంగా బీరువాను అందించాలని మానవ దృక్పథంతో అందజేశారు ఈ సందర్భంగా పలువురు సాంబశివరావు కుటుంబీకులకు పలువురు అభినందించారు ఈ సందర్భంగా సాంబశివరావు తండ్రి అయిన ముత్తయ్య వ్యవసాయ శాఖ ఏఓబి తారా దేవి ఏ ఈ ఓ వేదిత శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకించి అభినందించారు సేవా దృక్పథం కలిగిన వారు అరుదుగా ఉంటారని వారిని ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకు వచ్చి వ్యవసాయ శాఖకు అవసరమైన వాటిని వితరణ అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.





# పట్టుపురుగుల పెంపక కేంద్రానికి శ్రీ భాస్కర స్కూల్ విద్యార్థుల క్షేత్ర సందర్శన (ఫీల్డ్ ట్రిప్)



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మీనవోలు లోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామ వ్యవసాయ క్షేత్రంలో నిర్మించ బడిన సెరికల్చర్ యూనిట్ ను ఈరోజు సందర్శించారు వారి సైన్స్ పాఠంలో పేర్కొనబడిన సెరికల్చర్ పాఠాన్ని ఇంకా బాగా అర్థం చేసుకోవడానికి వీలుగా వీరిని ఉపాధ్యాయులు క్షేత్ర సందర్శనకు తీసుకెళ్లారు.మూడవ దశలో ఉన్నపట్టు పురుగులను ఫామ్ యజమానులు కొనుగోలు చేసామని తెలిపారు. ఈ పట్టు పురుగులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదుల్లో మల్బరీ ఆకులను 3రోజుల పాటుఆహారంగా తీసుకుని సెలైవా ను విడుదల చేసి తమ చుట్టూ ఒక వలగా గూడు కట్టు కుంటాయి. ఇలా కట్టుకున్న గూళ్లను బయట పట్టు మార్కెట్లో అమ్ముతారు. సాధారణ ఉష్ణోగ్రత, తడి లేకుండా ఉండడం, పట్టుపురుగులకు వైరస్ సోకకుండా జాగ్రత్త పడడం చర్యలు తీసుకున్నప్పుడు వీటి ఉత్పత్తి ద్వారా అధిక లాభాలు గడించొచ్చని యజమాని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం పెట్టుబడులు పెరి గి, గిట్టుబాటు ధర రాక నష్ట పోతున్నరైతాంగానికి వ్యవసాయేతర ఉత్పాదక కార్యక్రమంగా దీన్ని చేపట్టొచ్చు. ప్రభుత్వం ద్వారా దాదాపు రూ .3 లక్షల పైగా బ్యాంకు లోను,సబ్సిడీ పొందవచ్చు.గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు కూడా ఆపవచ్చు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాటయ్యటి వెంకటేశ్వరరావులు విద్యార్థులకు దిశా నిర్దేశన చేశారు.

## ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి:**ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ సూచించారు. శివాజీ జయంతి వేడుకలను నేలకొండపల్లి లో హిందువులు, హిందు సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించా రు. ప్రసాదం వితరణ కార్యక్రమం ను ప్రారంభించారు. ఆయన మాట్లాడారు... సామ్రాజ్యం ను సాధించిన గొప్ప యోధుడు, మంచి పరిపాలకుడన్నారు. ఆయన చూపిన ధైర్యసహాసాలు . ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. మత సహనం పాటించటమే కాకుండా మహిళలకు రక్షణ కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో 'హిందువులు పాగర్తి సుధాకర్, రవికుమార్. మల్ లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం, కె.స్వామిదాస్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, తంగెళ్ల సతీష్, జెల్లా సురేష్, కె. అప్పారావు, ఎలిగేటి గిరి, కందరబోయిన వెంకటరమణ, భూలక్ష్మి, రమాదేవి, మూడు రమేష్, ఉదయ్, నాగరాజు, వీరు నాయక్, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నివ్వండి

- చైర్మన్ వైస్ చైర్మన్ కమిషనర్ను సత్కరించిన రిసోర్స్ పర్సన్స్



**కల్లూరు ఫిబ్రవరి19: ప్రజా జ్యోతి:**మహిళా అభ్యున్నతకు అభివృద్ధికి సహకరించాలని మున్సిపాలిటీ నూతన చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి పట్టణ కమిషనర్ రామ దుర్గారెడ్డి మెప్మా టిఎంసి నరేష్ లను మున్సిపాలిటీ రిసోర్స్ పర్సన్లు గురువారం కోరారు .పట్టణ పరిధిలోని 17 సమాఖ్యలలో ఉన్న రిసోర్స్ పర్సన్ లు నూతన పాలకవర్గానికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రిసోర్స్ పర్సన్ లకు గత ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అట్టి సమస్యను పరిష్కరించాలని త్వరలో జీవనోపాధి కొరకు రుణ సౌకర్యం పట్టణంలోని అర్హత కలిగిన మహిళల కొరకు స్త్రీ నిధి బ్యాంకు లింకేజీ చిరు వ్యాపారులు కు రుణాలు అందించేందుకు అధికారులతో మాట్లాడి వారి ఆర్థిక అభివృద్ధికి శాఖ ప రంగా తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఎలాంటి విభేదాలు లే కుండా సమన్వయంగా మహిళల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎ లాంటి సమస్యలు ఉన్నా సరే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏఐటీయూ సీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ,మండల నాయకులు దామాల దయాకర్ రావు ,రిసోర్సు జొన్నలగడ్డ కుమారి, అనూష, శివనాగలక్ష్మి, పద్మ ,లక్ష్మి, సాహె దా బేగం, మంగమ్మ, కృష్ణకుమారి, పుష్ప రమ తదితరులు పాల్గొన్నారు .

## ఎస్సీ స్టడీ సర్కిల్ లో 5 నెలల ఉచిత శిక్షణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ స్టడీ సర్కిల్ లో నిరుద్యోగులకు 5 నెలల ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునే గడువు ఈనెల 22.02.2026 తో ముగియనుందని డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేసినారు. డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు http:tsstudy-circle.co.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 1న ఖమ్మం లోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందని, వివరాలకు 9866726277 సంప్రదించగలరు.

## రూరల్ ఏసీపీని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**ఎదులాపురం మున్సిపాలిటీ నూతన చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన పోకబత్తిన అనిత మరియు వైస్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన స్వర్గీయ తమ్మినేని కృష్ణయ్య తనయుడు తమ్మినేని నవీన్ సహచర కౌన్సిలర్లు వెంపటి ఉమా వెంకన్న,కడవ నవీన్ తదితరులు గురువారం సాయంత్రం రూరల్ ఏసిపి బిల్లా తిరుపతి రెడ్డి, రూరల్ సిఐ ముష్కరాజ్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఏసిపి తిరుపతి రెడ్డి చైర్పర్సన్,వైస్ చైర్మన్లను, ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో ఎదులాపురం మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు, అంతే కాకుండా మున్సిపాలిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ప్రజా సేవతో పాటు,ప్రశాంత వాతావరణం కోసం పోలీసు శాఖకు ఎల్లప్పుడూ మా మద్దతు ఉంటుందని చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి,ఒంటికొమ్ము శ్రీనివాస రెడ్డి ,తోట చిన్న వెంకటరెడ్డి, రామిశెట్టి రమేష్, వేంపటి సుధాకర్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరంతర శ్రామికుడికి ఘన సన్మానం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావును అయోధ్య నగర్ కాలనీవాసులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందజేసి, సాలువలతో సత్కరించారు. కాలనీ ప్రజలు చూపిన అభిమానంపై కౌన్సిలర్ దండి రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీ ప్రతి కష్టసుఖాల్లో, ప్రాంత అభివృద్ధిలో నిరంతర సైనికుడిలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై చూపిన అభిమానానికి ధన్యుడిన అంటూ భావోద్వేగానికి గురయ్యారు. కాలనీవాసులు పాల్గొన్నారు.